# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 14-04-2016**

హిందీ నుండి తెలుగులోకి అనువదించబడిన "తెలంగాణ ఆందోళన - గాంధీ వాదం పునఃస్థాపన" పుస్తకం హిందీ, తెలుగు ప్రతులను ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావుకు పుస్తక రచయిత శ్రీ రాంజీసింహ ఉదయన్ గరువారం నాడు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. వృత్తిరీత్యా జర్నలిస్టు అయిన బెనారస్ వాసి ఉదయన్ తెలంగాణ ఉద్యమ సమయంలో హిందీ మిలాప్ దినపత్రికకు హైదరాబాద్ నుంచి చీఫ్ ఎడిటర్ గా పనిచేశారు. ఉద్యమ నాయకుడిగా తెలంగాణ ఉద్యమాన్ని కేసిఆర్ నడిపించిన తీరును, కేసిఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష, తదనంతర పరిణామాలు, రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను సునిశితంగా పరిశీలించిన మీదట తానీ పుస్తకాన్ని వ్రాసినట్లు ముఖ్యమంత్రికి రచయిత తెలిపారు. శాంతియుత పంథాలో పూర్తిగా గాంధేయ మార్గంలో నడిచిన తెలంగాణ ఉద్యమం గాంధీ వాదాన్ని దేశంలో పునఃస్థాపించిందని ఉదయన్ అన్నారు. ఈ సందర్భంగా ఉదయన్ కృషిని సిఎం అభినందించారు. తన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రిని ఆయన ఆహ్వానించారు. అందుకు ముఖ్యమంత్రి సమ్మతించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**